





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 12 | సంచిక : 5 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | ఆదివారం 24 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda




### పర్యావరణహితంగా వినాయక చవితి పండుగ చేసుకోవాలి

## జీహెచ్‌ఎంసీ మేయర్

- గణేశ్ ఉత్సవాల కోసం జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు వెల్లడి
- జీహెచ్‌ఎంసీ పరిధిలో 2 లక్షల మట్టి విగ్రహాలను పంపిణీకి సిద్ధం ఉంచినట్లు వెల్లడి
- 25 వేల మంది కార్మికులు మూడు షిఫ్టుల్లో పని చేస్తున్నారన్న విజయలక్ష్మి

హైదరాబాద్ పెన్ పవర్: పర్యావరణహితంగా వినాయక చవితి పం డుగను జరుపుకోవాలని ప్రజలకు జీహె చ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి లో గణేశ్ చవితి

వివరాలు 2లో..

# తెలంగాణలో స్థానిక సమరం...



## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరపున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది.ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం
- రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు
- బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక
- పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం
- ఈ విధానంతోనే ఎన్నికల బరిలోకి దిగాలని అధికార పార్టీ యోచన



### ‘ఓట్ల చోరీ’ లోగోను ఆవిష్కరించిన

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు
- ఓట్ల చోరీని అడ్డుకుందామని రేవంత్ రెడ్డి పిలుపు




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ‘ఓట్ల చోరీ’ లోగోను ఆవిష్కరించారు. ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలో ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను విడుదల చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీని అడ్డుకుందామని, రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతునిద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.



### 2026లో తమిళనాడులో

## చరిత్ర సృష్టిస్తాం

- మధురై సభను విజయవంతం చేసిన మద్దతుదారులకు విజయ్ కృతజ్ఞతలు
- విమర్శల్లోని మంచిని మాత్రమే స్వీకరించి ముందుకు సాగుతామని వెల్లడి
- విభజన శక్తులకు, కపట రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టీకరణ
- 1967, 1977 నాటి చారిత్రక తీర్పు 2026లో పునరావృతమవుతుందని ధీమా
- పని మాత్రమే రాజకీయాల మాతృభాష అని కీలక వ్యాఖ్య

వివరాలు 2లో..

### అనిల్ అంబానీకి బిగుస్తున్న ఉచ్చు...

## రంగంలోకి దిగిన సీబీఐ



- ఎస్బీఐకి రూ.2,000 కోట్లకు పైగా మోసం కేసు
- ముంబైలోని పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- ఇటీవలే అనిల్ అంబానీని విచారించిన ఈడీ
- ఆర్‌కామ్‌ను ‘ఫ్రాడ్’గా ప్రకటించిన ఎస్బీఐ

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి కష్టాలు మరింత పెరుగుతున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ఎదుర్కొన్న కొన్ని రోజులకే, ఇప్పుడు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) రంగంలోకి దిగింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్), దాని ప్రమోటర్‌కు సంబంధించిన కార్యాలయాలపై శనివారం

వివరాలు 2లో..

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

- కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి
- హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ
- రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ

హైదరాబాద్ పెన్ పవర్:కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

వివరాలు 2లో..



## దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం చంద్రబాబు..

### ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి ఎన్ని వందల కోట్లంటే..



- ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి 931 కోట్లు
- సెకండ్ ప్లేస్ లో అరుణాచల్ సీఎం
- ఫేమా ఖండు ఆస్తి రూ.332 కోట్లు
- దేశంలో ఈ ఇద్దరు సీఎంలు బిలియనీర్లు
- బెంగాల్ సీఎం మమత లీస్ట్
- ఆమె ఆస్తి కేవలం రూ.15 లక్షలే
- తాజా జాబితా విడుదల చేసిన ఏడీఆర్

హైదరాబాద్ పెన్ పవర్: దేశంలోని అత్యంత సంపన్నుడైన ముఖ్య మంత్రిగా చంద్రబాబు నిలిచారు. ఆయన ఆస్తి రూ. 931 కోట్లని ఏడీఆర్ నివేదిక స్పష్టం చేసింది. అదే విధంగా చివరి స్థానంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఉన్నారు. ఆమె వద్ద

వివరాలు 2లో..

## అంతరిక్ష రంగంలో ‘ప్రైవేట్’కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

- రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు
- ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన
- గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని
- సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి
- త్వరలో గగన్‌యాన్, భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం



హైదరాబాద్ పెన్ పవర్:భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం ‘జాతీయ అంతరిక్ష దినోత్సవం’ సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న మంత్రి
- జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్న మంత్రి
- పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని సూచన

హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందు తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయా లని ఆయన పిలుపునిచ్చారు.

వివరాలు 2లో..



## హైదరాబాద్ వచ్చేయండి.. ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం

- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో
- ఓపెన్ ఏఐకి హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమన్న కేటీఆర్
- భారత్ లో తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నపం

హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ ‘ఓపెన్ ఏఐ’ భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక

వివరాలు 2లో..



### యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా..

## నేనెందుకు రాజీనామా చేయాలి?

- ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండ్ పై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్
- బీజేపీ మంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్న
- చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో రచ్చ



హైదరాబాద్ పెన్ పవర్::బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిస లాట ఘటన అంశం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. ఈ ఏడాది జూన్ 4న జరిగిన ఈ దురదృష్టకర ఘటనలో పదకొండు మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఫ్యాన్ స్పీడ్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై వైసీపీ పోరుకుసిద్ధమవుతుంది. ఈ మేరకు కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సెంటిమెంట్ గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను దశలవారీగా ప్రయివేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందన్న కార్మిక సంఘాలకు వైసీపీ అండగా నిలవాలని నిర్ణయించింది. ఈ మేరకు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు, విశాఖ కార్పొరేటర్లతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించేందుకు సిద్ధమయ్యారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు తమ ఉద్యమంలో కలసి రావాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పిలుపు నిచ్చారు.

**బలహీనంగా ఉండటంతో...**

ఉత్తరాంధ్రలో వైసీపీ బలహీనంగా ఉంది. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో వైసీపీని ప్రజలు ఆదరించలేదు. జిల్లాలకు జిల్లాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను తమ భుజానకెత్తుకునేందుకు ఫ్యాన్ పార్టీ సిద్ధమయింది. ఇప్పటికే నిన్న విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో వైసీపీ కార్పొరేటర్లు వత్తిడి తెచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి రాష్ట్రప్రభుత్వానికి పంపారు. దాదాపు 32 డిపార్ట్ మెంట్లలో ఉద్యోగులను తొలగిస్తున్నందున పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. దశలవారీగా ఈ పోరాటాన్ని ప్రారంభించాలని వైసీపీ నాయకత్వం కూడా నిర్ణయించింది.

**రాజకీయ పార్టీలతో కలిసి...**

వామపక్ష పార్టీలతో పాటు ఇతరగా కలసి వచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఉత్తరాంధ్రలోనే కాకుండా ఏపీ వ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించాలన్న యోచనలో వైసీపీ ఉంది. ముందుగా స్థానిక నాయకత్వంతో కలసి పోరాటం చేయడంతో పాటు కార్మిక సంఘాలను అవసరమైతే ఢిల్లీకి తీసుకెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని దాదాపుగా నిర్ణయించినట్లు తెలిసింది. అలాగే వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలకు మద్దతుగా త్వరలోనే విశాఖకు వచ్చేందుకు కూడా పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం మీద ఉత్తరాంధ్రలో తిరిగి నిలదొక్కుకునేందుకు వైసీపీ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ఆయుధంగా మలుచుకుంటుంది. మరి ఈ ఉద్యమం వైసీపీకి ఎంత మేరకు లాభిస్తుందన్నది చూడాలి.

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

- మొదటి పేజీ తరువాయి

ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి బూత్‌కు ఒకరు ఇంఛార్జ్‌గా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని ఆదేశించారు.నియోజకవర్గంలోని 7 డివిజన్లలో ఇంఛార్జ్ ఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. డివిజన్లలో కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. బూత్ వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

- మొదటి పేజీ తరువాయి

తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు.పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు.

హైదరాబాద్

మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ డీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పర్యావరణహితంగా వినాయక చవితి పండుగ చేసుకోవాలి

- మొదటి పేజీ తరువాయి

ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆమె తెలిపారు. జీహెచ్ఎంసీ తరఫున 2 లక్షల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీకి సిద్ధం చేశామని ఆమె వెల్లడించారు. గణేశ్ పండుగ కోసం 25 వేల మంది కార్మికులు మూడు షిఫ్టుల్లో విధుల్లో ఉంటారని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్యం, వీధిలైట్లు, చెట్ల తొలగింపు, రోడ్ల మరమ్మతులు, నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలియజేశారు.

# 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 1967, 1977లలో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చినట్టే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు కూడా ఘన విజయాన్ని అందిస్తారని ఆయన అన్నారు. మధురైలో జరిగిన పార్టీ రెండో రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం కావడంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధురై సభను చరిత్రలో ఒక కీలక మలుపుగా అభివర్ణించిన విజయ్, సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తన హృదయం గర్వంతో, ఆనందంతో నిండిపోయిందని తెలిపారు. "సముద్రమంతా మధురైలో కలిసినట్టుగా ప్రజలు తరలివచ్చారు. ఇంతటి ప్రేమను పొందడానికి నేనేం తపస్సు చేశానో అర్థం కావడం లేదు. మీరంతా నా కుటుంబంగా దొరికినందుకు ఆ భగవంతుడికి, ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. తమ రాజకీయాలు ఎల్లప్పుడూ విభజన శక్తులకు, ప్రభుత్వంలోని కపట నాటకాలకు వ్యతిరేకంగానే ఉంటాయని విజయ్ స్పష్టం చేశారు. "మా స్పష్టమైన, రాజీలేని వైఖరిని ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఇకపై ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు సాగుతాం. ఎందుకంటే, పనే రాజకీయాల మాతృభాష" అని ఆయన

అన్నారు. తమపై వచ్చే విమర్శల నుంచి కేవలం మంచిని మాత్రమే స్వీకరించి, ప్రతికూలతలను చిరునవ్వుతో తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన పార్టీ ఆఫీస్ బేరర్లు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలకు విజయ్ ధన్యవాదాలు తెలిపారు. తమ రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలు, నిజాయతీ పునాదులపై ప్రజా కేంద్రకంగానే సాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు. స్వచ్ఛమైన, ప్రజల కోసం పనిచేసే రాజకీయ అధికారాన్ని సాధించి తీరుతామని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

- మొదటి పేజీ తరువాయి

విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్'

మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం చంద్రబాబు..

- మొదటి పేజీ తరువాయి

కేవలం రూ. 15 లక్షల ఆస్తి మాత్రమే ఉన్నట్టు నివేదిక తేల్చింది. డిసెంబర్ 2024 తర్వాత జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల తర్వాత రూపొందించిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా నివేదిక ఇచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎంలు దాఖలు చేసిన అఫిడవిట్‌లలో పేర్కొన్న డేటా ఆధారంగా ఈ జాబితా రూపొందించినట్టు స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కూడా రూ.931 కోట్లకు పైగా ఆస్తులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు, అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన పెమా ఖండు (రూ.332 కోట్లు) తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ ఇద్దరు మాత్రమే జాబితాలో బిలియనీర్లు. నివేదిక ప్రకారం, బెనర్జీ రూ.15 లక్షల ఆస్తులు ప్రకటించగా, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా రూ.55 లక్షల ఆస్తులు కలిగి ఉన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ రూ.1 కోటి కన్నా కొంచెం ఎక్కువ ఆస్తులతో చివరి నుంచి మూడో స్థానంలో ఉన్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్తి విలువ 30.10 కోట్లు అని ఏడీఆర్ నివేదిక పేర్కొంది.

**బెంగాల్ సీఎంకు ఇల్లు లేదు**

ఎన్నికల అఫిడవిట్ ప్రకారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఎలాంటి ఇల్లు, భూమి లేదు. 2020-21లో మమతా బెనర్జీ దాఖలు చేసిన ఆదాయపు పన్నురిటర్న్ , రూ. 15.4 లక్షలు. 2016 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఆమె ఆస్తుల విలువ 30.40 లక్షలు.

ఆమె అఫిడవిట్‌లో తన వద్ద "చేతిలో నగదు" రూ. 69,255 అని, తన బ్యాంకు బ్యాలెన్స్ 13.5 లక్షలు ఉందని చెప్పారు. ఎన్నికల ఖర్చు ఖాతాలో1.50 లక్షలున్నట్టు పేర్కొన్నారు. 2019%-%20 సంవత్సరానికి గాను ఆమె పన్ను మినహాయింపు ద్వారా 1.8 లక్షలుగా చూపించారు. తన వద్ద 43,837 రూపాయల విలువైన 9 గ్రాముల బంగారం కూడా ఉందని వెల్లడించారు.

# హైదరాబాద్ వచ్చేయండి.. ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం

- మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.

వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు (%ూ×%) వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు.భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలనుకుంటున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ హైదరాబాద్‌లో ఉందని ఆయన నొక్కి చెప్పారు. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి అగ్రశ్రేణి సంస్థలను ప్రస్తావిస్తూ, ఈ వాతావరణం ఓపెన్ ఏఐ కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.ఈ ఏడాది చివర్లోగా భారత్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఓపెన్ ఏఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేటీఆర్ ఆహ్వానం నేపథ్యంలో, సంస్థ తన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.ఐ

# అనిల్ అంబానీకి బిగుస్తున్న ఉచ్చు... రంగంలోకి దిగిన సీబీఐ

- మొదటి పేజీ తరువాయి

సీబీఐ అధికారులు దాడులు నిర్వహించారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)కు సుమారు రూ. 2,000 కోట్లకు పైగా నష్టం కలిగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ రుణ మోసం కేసుకు సంబంధించి ఈ సోదాలు జరిగాయి. ముంబైలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించినట్లు సీబీఐ వర్గాలు వెల్లడించాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మార్గదర్శకాల ప్రకారం, జూన్ 13నే ఆర్‌కామ్, అనిల్ అంబానీ ఖాతాలను ఎస్బీఐ 'ఫ్రాడ్'గా వర్గీకరించింది. తీసుకున్న రుణాలను దుర్వినియోగం చేశారని, నిధులను పలు గ్రూప్ కంపెనీలకు అక్రమంగా మళ్లించారని బ్యాంకు గుర్తించింది. తాము జారీ చేసిన షోకాజ్ నోటీసులకు ఆర్‌కామ్ ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేవని ఎస్బీఐ స్పష్టం చేసింది. ఆర్బీఐ నిబంధనల ప్రకారం, ఒక ఖాతాను ఫ్రాడ్‌గా గుర్తించిన 21 రోజుల్లోగా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, కొన్ని రోజుల క్రితమే అనిల్ అంబానీని ఈడీ అధికారులు దాదాపు తొమ్మిది గంటల పాటు విచారించారు. సుమారు రూ. 17,000 కోట్ల రుణ మోసం కేసుకు సంబంధించి మనీలాండరింగ్ కోణంలో ఈ విచారణ జరిగింది. ఈ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని, అన్ని ఆర్థిక నిర్ణయాలు కంపెనీ బోర్డు తీసుకుందని, తాను కేవలం సంతకాలు మాత్రమే చేశానని అంబానీ చెప్పినట్లు సమాచారం. ఈడీ దాడుల్లో కీలక పత్రాలు, హార్డ్ డ్రైవ్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు సీబీఐ కూడా దాడులు చేయడంతో అనిల్ అంబానీ చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకుంటోంది.

# యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై సిద్ధరామయ్య స్పందిస్తూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినపుడు అక్కడి ముఖ్యమంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్నించారు.

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా సందర్భంగా తొక్కిసలాట జరిగి 39 మంది చనిపోయారని గుర్తుచేస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. 2008లో హిమాచల్ ప్రదేశ్ లోని నైనా దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 162 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని, అప్పుడు కూడా ఆ రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ సీఎం ప్రేమ్ కుమార్ ధుమాల్ కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు.

2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్ లోని జోధ్ పూర్ చాముండి దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 250 మంది చనిపోయారని, అప్పుడు సీఎం పదవిలో ఉన్న బీజేపీ నేత వసుంధరా రాజే కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2022లో ఐపీఎల్ టైటిల్ గెల్చుకున్న గుజరాత్ టైటాన్ జట్టు కరోనా వ్యాప్తి పీక్ స్టేజీలో ఉన్న సమయంలోనూ విజయోత్సవాలు జరుపుకుందని, అందులో సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుటుంబం, గుజరాత్ సీఎం భూపేంద్ర పాటిల్ కూడా పాల్గొన్నారని చెప్పారు. ఓవైపు మహమ్మారి వేగంగా వ్యాపిస్తున్న సమయంలో విజయోత్సవాల పేరుతో భారీగా జనం గుమిగూడినా ఎవరూ నైతిక బాధ్యత వహించలేదని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎంతటి ఘోరం జరిగినా ఎవరూ నైతిక బాధ్యత వహించరు, బీజేపీ సీఎంలు, మంత్రులు రాజీనామా చేయరు కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం రాజీనామా చేయాలని అదే బీజేపీ నేతలు డిమాండ్ చేస్తారంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు.

# బాబు ఇచ్చిన హామీలు పెద్ద మోసం... !




- అధికారం కోసం వంద అబద్ధాలు...!
- ఇచ్చిన హామీలు అట్టర్ ఫ్లాప్
- రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్లు తొలగింపుపై చంద్రబాబు పగ

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 23:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యిందని వైసిపి పార్టీ పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అన్నారు. శనివారం జడ్పీ గెస్ట్ హౌస్ లో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ " సమావేశంలో శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు.

శనివారం మండలంలో ఈ సందర్భంగా"బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలకు పెద్ద మోసం చేశారనీ అన్నారు, గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పార్టీలకు, కులాలకు, అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తే ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులు కూడా పథకాలు తొలగించే పరిస్థితి ఈ రాష్ట్రంలో చూస్తున్నాం అని అన్నారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వికలాంగులు,వృద్ధాప్య పెన్షన్ అర్హులైన లబ్ధిదారులు ఎంతో మంది పెన్షన్లు గడప వద్దకే తీసుకుని ఆనందంగా ఉంటే.. ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు మాత్రం దివ్యాంగులు పై పగ పట్టి రాష్ట్రంలో అర్హులైన వారికి కూడ పెన్షన్లు తొలగించి రోడ్డు పాలు చేశాడు దివ్యాంగుల ఉసురు తగులుతుందని అన్నారు, రోడ్ల మీద ఈరోజు చూస్తుంటే లక్షలు మంది దివ్యాంగులు రోడ్డు మీద వారు ఆవేదన చూస్తుంటే కనీసం చంద్రబాబు నాయుడు కి మానవత్వం కూడ లేదని ఆవేదన చెందారు,

ప్రభుత్వంపై ప్రశ్నించిన వారికి వైఎస్సార్ సీపీ నాయకులకు సోషల్ మీడియా కార్యకర్తలకు తప్పుడు కేసులు పెడుతున్నారు,ఇలాంటి రాక్షస పాలన ఈ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తున్నారు కావున గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏం మేలు చేశారు.. ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ప్రజలకు ఏం మోసం చేసారు అన్నది గ్రామ పంచాయతీ స్థాయిలో మండల నాయకులు సమన్వయం చేసుకుని చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు తెలియజేయాలని నాయకులకు శాసన సభ్యులు దిశ నిర్దేశం చేశారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, చింతపల్లి మండల జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, పంచాయతీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగటి ముసిలి నాయుడు, గూడెం కొత్త వీధి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పొడుగు అచ్యుత్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు వనగల వెంకటేష్, ఆర్గనైజేషన్ జిల్లా కార్యదర్శి పొట్టిక పోతురాజు, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి సుమర్ల సూరిబాబు, ఐటీ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు నీలపు సూరిబాబు,సీనియర్ నాయకులు గోకిరి చిన్నారావు, మండల ఉపాధ్యక్షులు నరసి క్రిష్ణ, చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూసారి కృష్ణారావు,ఎంపీటీసీలు:- సద్ద మల్లీశ్వరి, సాగిన మల్లికార్జున రావు, సర్పంచులు:- పొట్టిక భవానీ, రావుల వెంకటలక్ష్మి, కిముడు సత్యనారాయణ, బాలకృష్ణ, కురిజి పెంటమ్మ, సీనియర్ నాయకులు వంతాల నారాయణ, నాయకులు మాదల చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ స్టడీ మెటీరియల్ పంపిణీ

### గూడెం అద్దరవీధిలో విద్యార్థికి సాయం చేసిన దుమంతి సత్యనారాయణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలానికి చెందిన గూడెం అద్దరవీధి గ్రామానికి చెందిన సాగిన వీరన్నపడాల్, బి.ఎస్సి,బి.ఈడి పూర్తి చేసి ప్రస్తుతం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షల కోసం సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా, అతనికి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను గూడెం కొత్త వీధి మండల డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ అందించారు. అభ్యాసంలో ఉన్న యువతకు సహాయం చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు దుమంతి సత్యనారాయణ తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు అధిక స్థాయిలో విజయాలు సాధించాలన్న ఆశయంతో ఈ ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాగిన వీరన్నపడాల్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. సత్యనారాయణ యొక్క సహాయం నా పై విశ్వాసాన్ని పెంచింది," అని అన్నారు. సామాజిక బాధ్యతగా ఈ విధంగా విద్యార్థులకు సహాయంగా నిలిచిన దుమంతి సత్యనారాయణకి గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## అంగనవాడి కేంద్రాల్లో "ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే"



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 23:** శనివారం కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాజేంద్రపాలెం సెక్టార్ పరిధి రాజేంద్రపాలెం, సింగవరం అంగన్వాడీ కేంద్రాల్లోనూ, అలాగే కొయ్యూరు సెక్టార్ పరిధి లోని సురేంద్ర పాలెం, కొయ్యూరు అంగన్వాడీ కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు జిపి రమ్య లత, దుమంతి వెంకటరమణమ్మ, పీట వెంకటరమణమ్మ, రత్నం స్థానిక పిల్లల ఎర్లీ ఎడ్యుకేషన్ కు సంబంధించి నేర్పిన పాఠాల వివరాలను తల్లులకు వివరించారు. జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు అంగన్వాడి కార్యకర్తలు వివరించారు.

# పిరమిడ్ ధ్యాన కేంద్రంఆధ్వర్యం లో 15వ ధ్యాన వసంతోత్సవం





**గాజువాక : పెన్ పవర్ ,ఆగస్టు 23** భగవాన్ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రం 15వ ధ్యాన వసంతోత్సవం పెదగంట్యాడ జి.వి.యం.సి. కళ్యాణ మండపంలో ధ్యాన కేంద్రం నిర్వాహకులు మీసాల శివగణేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి, పల్లా కార్తీక్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పల్లా కార్తీక్ , గాజువాక ప్రాంతంలో గల వివిధ ధ్యాన కేంద్రాలు నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, పత్రీజీ అశయమే తన ఆశయంగా భావిస్తూ ధ్యాన జగత్, శాఖాహార జగత్, పిరమిడ్ జగత్ నిర్మాణానికి ఎల్లవేళలా కృషి చేస్తూ ఈ 15 సంవత్సరాల ఎంతో సమయ స్ఫూర్తితో, ధ్యానం, శాఖాహార ర్యాలీలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. విశాఖపట్నంలో ఎవరు చేయని విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సభ్యులు వనిత, యోగా శిక్షణ గూరుజి అప్పలరాజు, నీలకంఠం, దేవిక, ధనలక్ష్మి, గణేష్, పోలిరాజు, భాగ్య గౌరి, కనకారావు, వాణి, భారతి, రామారావు, చిన అప్పారావు ఇంకా అనేక మంది ధ్యానులు పాల్గొన్నారు.

# సీనియర్ నేతలు గైహాజర్...

- ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు భంగపాటు
- ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు కు సీనియర్ వైసీపీ నేతలు షాక్.. కార్యక్రమానికి గైర్హాజర్

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు23:** పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు మండల వైసీపీ సీనియర్ నేతలు ఊహించని షాక్ ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ ' కార్యక్రమానికి మండలంలో సీనియర్ నేతలెవరూ హాజరు కాలేదు. దీనితో విస్మయానికి గురైన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు చేసేది లేక హాజరైన కొద్దిపాటి నేతలు బిడిజన అప్పారావు, నర్సి కృష్ణ, పొట్టిక పోతురాజు, కొండ గోకిరి, డౌనూరు, మూలపేట, శరభన్నపాలెం, పెదమాకవరం సర్పంచులు అలాగే అచ్యుత్, తదితర స్థానిక నేతలు తోపాటు చింతపల్లి గూడెం కొత్త వీధి చెందిన కొద్దిమంది నాయకులతో కార్యక్రమాన్ని ముగించారు. ఇదిలా ఉండగా విశ్వేశ్వర రాజు ఎమ్మెల్యేగా గెలవకముందు వందల మంది కార్యకర్తలతో ప్రచారానికి హాజరైన మండల సీనియర్ నేతలైన ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, సీనియర్ నేతలు జల్లి బాబులు, గాడి సత్యనారాయణ, కొప్పు రాజులమ్మ, బండి సుధాకర్, గాడి నాగమణి, అప్పన గజ్జయ్య దొర, గాడి అచ్చిరాజు,ధోని బాబ్జి అలాగే పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమానికి గైరాజరవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మండలంలో పలు పార్టీ పదవులు కేటాయించడంలో ఎమ్మెల్యే ఏకపక్షధోరణి అవలంబించారని ఈ సీనియర్ నేతలు కినుక వహించారా? లేక ఎమ్మెల్యే వలన వీరికి ప్రత్యేకంగా ఏదైనా అవమానం జరిగి ఉంటుందా? అని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. మండలంలో సుమారు 26 మంది వైసీపీ సర్పంచులు, 14 మందికి 13 మంది ఎంపీటీసీలు ఉండగా కేవలం ఐదుగురు సర్పంచులు, ముగ్గురు ఎంపీటీసీలు మాత్రమే కార్యక్రమానికి హాజరవడం వెనక అసంతృప్తి ఏమై ఉంటుందని పార్టీలో కార్యకర్తలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. రేపో మాపో స్థానిక, పంచాయితీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో పార్టీలో సీనియర్ నేతలు అసంతృప్తిలో ఉండడం పార్టీకి తీరని నష్టం చేకూర్చుతుందని పార్టీలోని వారే అభిప్రాయపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండల వైసీపీలోని సీనియర్ నేతలంతా పార్టీ కార్యక్రమానికి గైరాజరవడం ఎవరికి మింగుడు పడడం లేదు.



## డుంబ్రిగుడలో ఏకీగ్రవంగా పీసా ఎన్నికలు.

- ఉపాధ్యక్ష, కార్యదర్శిగా శంకరరావు, సింహాద్రి.



**డుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 23:** మండల కేంద్రం డుంబ్రిగుడలో పిసా కమిటీ ఎన్నికల అధికారిని సునీత ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా పీసా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిసా కమిటీ ఉపాధ్యక్షుడిగా తుడుము. శంకర్రావు, ప్రధాన కార్యదర్శిగా మండ్యగురు. సింహాద్రిని గ్రామస్తులు ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిని ఉపాధ్యక్ష, కార్యదర్శికి ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు మా శక్తికి మించి కృషి చేస్తామని చెప్పారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ ఎన్నికల సిబ్బంది, తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ జెడ్పిటిసి శ్రీరాములు, వైసీపీ మండల నాయకులు విజయదశమి,అల్లూరి యూత్ సభ్యులు,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొండిగుమ్మ తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- 38 లక్షల నిధులతో 6 వందల మీటర్ల రోడ్డు నిర్మాణం.
- టిడిపి మండల అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 23.**మండలంలో గల బాబుశాల పంచాయతీలో పిఆర్ రోడ్డు నుండి మొండిగుమ్మ వరకు 6 వందల మీటర్లు తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మండల టిడిపి అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంతో కాలం నుండి రోడ్డు లేక పంచాయతీ ప్రజలు ఇబ్బంది పడుతున్నరని, ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది అన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతుందని, డోలిమోతలు లేని గిరిజన గ్రామాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏడాది కాలంలోనే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించేందుకు అడుగులు వేస్తుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సామల బాబూజీ, వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, మండల టీడిపి ఉప కోశాధికారి కిరసాని పద్మనాభం, మాజీ ఎంపిపి కొండలరావు, తెలుగు యువత అధ్యక్షులు చిన్ని, వార్డ్ మెంబర్ విజయ్ కుమార్, గ్రామ పెద్దలు ప్రసాద్, అప్పారావుతో పాటు, నవీన్ కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత.

- ఎంపీడీవో ప్రేమ్ సాగర్.





**డుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 23:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రజల సామాజిక బాధ్యత అని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి అరకు పాడేరు ప్రధాన రహదారి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ త్రివేణి,మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు వంట వార్పు 3 వ రోజు కొనసాగింపు



**పద్మనాభం. పెన్ పవర్, ఆగస్టు 23** :పద్మనాభం. మండలంలోని కృష్ణాపురం గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 88. 93 నెంబర్లలో ఉన్న డి ఫారం భూమి 66 ఎకరాలు భూమిని

రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పేరుతో రైతుల నుండి తీసుకోవడానికి ఏర్పాట్లు స్థానిక రెవె న్యూ అధికారులు చేస్తున్నారు. రైతుల నిర్వ హించిన వంట కార్యక్రమానికి శు క్రవారం ఆర్ఎ స్ఎన్ మూర్తి అప్పలనాయుడు. సూర్యనారా యణ పాల్గొని మాట్లాడారు. రైతుల సమస్య లపై అండగా నిలబడి రైతులకు భూ సమస్య పరిష్కారం అయ్యావు అంతవరకు సవరాలు కొనసాగిస్తామన్నారు అవసరమైతే తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని అన్నారు. రైతులు తెలుసుకొని బుధవారం నుండి వారు భూములు సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో వంటా ఓర్పు కార్యక్రమాన్ని ఈ ఏర్పాటు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్కు భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారికి వ్రాతపూర్వకంగా రైతులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఎటువంటి గ్రామసభ లేకుండా రైతులు అనుమతి తీసుకో కుండా రెవెన్యూ అధికారులు బలవంతంగా భూసేకరణ పేరుతో యంత్రాలు పెట్టి సాగు చేయడంపై రైతులు మండిపడ్డారు దేనితో భీమిలి సిపిఎం కార్యదర్శి ఆర్ఎస్ అండ్ మూర్తి 78వ కార్పొరేటర్ గంగా రావు స్పందించి రైతు లకు మద్దతుగా నిలబడి జిల్లా అధికారులతో మాట్లాడారు రైతుల స్థలంలో వంట ఓర్పు కార్యక్రమాన్ని మూడు రోజులుగా కొనసాగించా రు సమస్య పరిష్కారం శిబిరాన్ని తీయమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రైతులు అప్పలరాజు నారా యణరావు అప్పలనాయుడు రాంబాబు ఎం.వలసయ్య ఎం పైడ్ అన. వై కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కాలబైరవుడికి పొలాల అమావాస్య సందర్భంగా మహాభిషేకం. క్షీరాభిషేకం





**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 23** జీవీఎంసీ 64వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి పొలాల అమావాస్య సందర్భంగా మహాభిషేకం క్షీరాభిషేకం ప్రత్యేక హెూమాలు పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి శనివారం అన్నప్రసాదం ఆలయ కమిటీ వారిఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు . ముఖ్య అతిథులు మాట్లాడుతూ పొలాల అమావాస్య కాలభైరవుడికి అభిషేకం హెూమంలు చేయడం జరిగిందని దీనివల్ల మన పితృదేవులకు మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు , కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని దృఢ సంకల్పంతో స్వామిని పూజిచేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారని అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల బైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శుభదాయకమని కొనియాడారు పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని వారి కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. అశోక్ నగర్ వాస్తవ్యులు గంగరాజు హనుమాన్ చాలీసా సుందరాకాండ భక్తులకు ప్రవచనాలు వినిపించారు.ఈ కార్యక్రమంలో డి. నాగరాజు,ఉషారాణి, అరుణ, కాంతమ్మ, పైడితల్లి, స్వాతి, సావిత్రమ్మ, లక్ష్మమ్మ, చిన్నమ్మలు, జి.కుమారి,కె.భవాని, రూపా దేవి, జి. పద్మ, సత్యవతి, ఆడారి లక్ష్మి ఈ కార్యక్రమంలో మరియు ఆలయ కమిటీ సభ్యులు కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు.

## భద్రగిరి సిహెచ్సీను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్.



**గుమ్మలక్ష్మీపురంలో ఆగస్టు 23.పెన్ పవర్.** మండలంలో గల భద్రగిరి,సి హెచ్ సి ఎస్.ను జిల్లా ముఖ్య వైద్య ఆరోగ్య అధికారి నాగభూషణరావు శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మేరకు ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి.రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కొత్త ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వైద్యులు రవి,షణ్ముఖి,హెచ్ ఎన్,మంగమ్మ,యుడిసి త్రినాథ, ఎస్,ఎస్ వెంకట రావు,ఉన్నారు.

# ప్రవేటు స్థలం కోసం ఇరు పార్టీ లు దాడులు ,ప్రతి దాడులు

● పోలీస్ స్టేషన్ కి చేరిన పంచాయితీ

**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 23** పారిశ్రామిక ప్రాంతం విశాఖ జిల్లా గాజువాక కాపు తుంగ్లం గ్రామంలో గల సర్వే నంబర్ 81/3 విస్తీరణలో గల 40 సెంట్లు భూమి రెండు వర్గాల మధ్య విభేదాన్ని రాజేసింది.. ఇరువర్గాలు ఒకరి పై ఒకరు గాజువాక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకున్నారు. కాపు తుంగ్లం గ్రామానికి చెందిన కరణం దేవుడమ్మ మాట్లాడుతూ మా స్వాధీనంలో ఉన్న 40సెంట్లు భూమిని పుల్లారెడ్డి, రమాదేవి యుగేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సహాయంతో 150 మంది రౌడీలు మారనాయుధాలతో కత్తులు,గొడ్డళ్ళు, పట్టుకొని అర్ధరాత్రి సమయంలో మా స్థలంలోకి దౌర్జన్యంగా వచ్చి సీసీ కెమెరాలు, కంటైనర్లు, మొక్కలను ధ్వంసం చేశారని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో దాడి చేసిన సీసీ ఫుటేజ్ ను గాజువాక పోలీసులకి చూపించమని తెలిపారు. గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఉపయోగం లేదని, ప్రేక్షక పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్థానిక నాయకులు నగర కమిషనర్ కలుగజేసుకొని మా పై



దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి మా భూమిని మాకు చట్టపరంగా ఇప్పించాలని కోరారు. మరోపక్క రమాదేవి వర్గీయులు మాట్లాడుతూ న్యాయస్థానానికి లోబడి చట్టపరంగా మా భూములో మేము పనులు చేసుకుంటున్నామని తెలిపారు.

# కాఫీ, మిరియాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం లభిస్తుంది

జాతీయ రహదారి విస్తరణలో రైతుల ఆందోళనకు స్పందించిన అధికారులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 23:**జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో కాఫీ తోటలు, మిరియాల సాగు నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందజేస్తామని జీకే వీధి తహసిల్దార్ హెచ్. అన్నాజీ రావు హామీ ఇచ్చారు. పెదవలస పంచాయతీ కార్యాలయంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బందితో కలిసి ఆయన రైతులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, వంతెనల నిర్మాణం, రహదారి విస్తరణ పనుల సమయంలో తమ పంటలు తొలగించబడ్డాయని, కానీ నష్టపరిహారం ఇంకా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ అన్నాజీ రావు, “నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. అయితే రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో నష్టపోయిన పంటలకు పరిహారం వర్తించదు” అని స్పష్టం చేశారు.పెదవలస, చాపరాతిపాలెం, రంపులు గ్రామాల్లో పలు హెక్టార్లలో కాఫీ, మిరియాలు పంటలు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని ఇప్పటికే సబ్ కలెక్టర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తహసిల్దార్ తెలిపారు.సమావేశంలో సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, పంచాయతీలో వివిధ పార్టీల నాయకులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డ్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 23**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని 87వ వార్డులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విష జ్వరాలు వ్యాపించే దోమలు మంచినీటిలోనే పుడతాయని నీటి నిలువలు వండుకుండా మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలని,ప్రతీ ఒక్కరు తడి, పొడి చెత్తలను వేరుచేసి, ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే వారికి అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, సీనియర్ నాయకులు పావాడ రమణమూర్తి, ద్రోణాద్రి అప్పలనాయుడు,ఆనంద్ కుమార్,వెంకటర్రావు కడుపుట్ల శ్రీను, బొడ్డేటి దేముళ్ళు, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, శానిటరీ సిబ్బంది, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో: సీలేరు జెన్‌కోలో ఈగల్ టీం అవగాహన కార్యక్రమం








**విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకూడదు**

**ఇన్స్పెక్టర్ సూర్య మోహనరావు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 23:**తూర్పుగోదావరి జిల్లా ఈగల్ టీం ఆధ్వర్యంలో శనివారం “డ్రగ్స్ వద్దు బ్రో” అనే స్లోగన్‌తో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం సీలేరు జెన్‌కో కళ్యాణ మండపంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, స్థానిక అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈగల్ టీం ఇన్స్పెక్టర్ పీవీ సూర్య మోహనరావు మాట్లాడుతూ, “దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం. అయితే కొంతమంది యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల బారిన పడుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు” అని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉద్యోగుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, “మీరు పని చేస్తున్న ప్రాంతాల్లో గంజాయి విస్తరణ గురించి తెలుసుకుని, సమాజానికి కలిగే నష్టాన్ని అర్థం చేసుకోవాలి. గంజాయి, డ్రగ్స్ సంబంధిత సమాచారం టోల్‌ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయడం మీ సామాజిక బాధ్యత” అని అన్నారు.ఈ సందర్భంగా ఎన్‌డీపీఎస్ చట్టాల ప్రాముఖ్యతను వివరించిన సూర్య మోహనరావు, డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే ఏవిధంగా వ్యక్తిగత జీవితం దెబ్బతింటుందో స్పష్టంగా వివరించారు.కార్యక్రమంలో సీఐ నారాయణరావు, ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ రాజేంద్రప్రసాద్, సీలేరు రేంజ్ అధికారి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గేతో వైసీపీ ఎంపీ...వ్యూహాలు ఉన్నాయా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో చాలా జరుగుతూంటాయి. నిజానికి దేశ రాజకీయాల్లోనే తెలుగు రాజకీయాలు వెరీ స్పెషల్ అని అంటారు. మొదటి నుంచి తెలుగు రాజకీయాలు పవర్ ఫుల్ గా సాగుతాయి అని అన్నది విశ్లేషణ. ఇదిలా ఉంటే జాతీయ స్థాయిలో ఏ పరిణామం జరిగినా దాని పర్యవసానాలు తెలుగు రాజకీయాల్లో ప్రతిబింబిస్తూంటాయి. మరీ ముఖ్యంగా ఏపీ పాలిటిక్స్ రూటే సెపరేట్ అని కూడా అంటారు. ఇక ఉప రాష్ట్రపతి ఎన్నికలు జాతీయ స్థాయిలోనే కాదు ఏపీలోనూ కాక రేపుతున్నాయి. తెలుగు బిడ్డ సెంటిమెంట్ కూడా పెద్ద ఎత్తున చర్చకు వస్తోంది. ప్రాంతీయ పార్టీల స్టాండ్ సైతం బిగ్ డిబేట్ కి దారి తీస్తోంది.

**ఎంపీ మేడ సంచలనం :**

ఒక వైపు నువ్వా నేనా అన్నట్లుగా ఉప రాష్ట్రపతి ఎన్నికలు ఎన్డీయే ఇండియా కూటమిల మధ్య సాగుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల మీద ఫోకస్ పెడుతూ ఈ ఎన్నికల వ్యూహాలు ఉన్నాయి. అంతే కాదు తెలుగు రాజకీయ పార్టీల మీద సైతం ప్రభావం చూపిస్తున్న నేపథ్యంలో సడెన్ గా వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు, అధినేత జగన్ సొంత జిల్లాకు చెందిన మేడ రఘునాథరెడ్డి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గెని కలసి వచ్చారు. ఇది జాతీయ స్థాయిలోనే కాదు తెలుగు రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టించింది. వైసీపీ అధినేత జగన్ కి మరో ఎంపీ షాక్ ఇస్తున్నారు అన్న చర్చ కూడా సాగుతూ వచ్చింది.

**తూచ్ అనేసిన ఎంపీ :**

అయితే అలాంటిది ఏదీ లేదని ఎంపీ మేడ రఘునాథరెడ్డి సొంతంగా వీడియో బైట్ ని రిలీజ్ చేసి మీడియాకు వదిలారు. తాను ఎప్పటికీ జగన్ కి విధేయుడిని అన్నారు. తన రాజకీయ జీవితంలో వైసీపీని వీడేది లేదని పక్కాగా చెప్పారు. తనకు ఎంతో కాలంగా మల్లికార్జున ఖర్గె తెలుసు అని ఆయనను అందుకే మర్యాదపూర్వకంగా కలిశాను అని చెప్పారు. అయితే ఎంత ఖర్గెతో పరిచయం ఉన్నా ఇది సమయం సందర్భం కాదని తెలిసి మేడ ఎందుకు కలిశారు. ఈ విధంగా కలిస్తే రాజకీయ రచ్చ పీక్స్ లో ఉంటుంది అన్నది ఆయనకు తెలియదా అన్న చర్చ కూడా అంతా సాగుతోంది.

**జగన్ వైపు చూపు :**

ఇక మేడ వెళ్ళి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని కలిశారు. అయితే ఈ విషయంలో మొదట జగన్ కి ఎంపీ షాక్ ఇచ్చారు అని ఒక సెక్షన్ ఆఫ్ మీడియా ప్రచారం చేస్తూ వచ్చింది. అయితే లేటెస్ట్ గా మరో ప్రచారం సాగుతోంది. జగన్ కి తెలియకుండా ఎంపీ మేడ వెళ్ళరని అది జరిగేది కాదన్నది ఆ ప్రచారంలోని సిసలైన మ్యాటర్. అంటే జగన్ ఆయనను స్వయంగా కాంగ్రెస్ పెద్దల వద్దకు పంపించారని అంటున్నారు. అలా కాంగ్రెస్ వైపు నుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవడానికి జగన్ మార్క్ మాస్టర్ ప్లాన్ ఇదని ప్రచారం చేస్తున్నారు.

**భవిష్యత్తు బంధాలట :**

ఈ రోజున ఎన్డీయేతో సన్నిహితంగా ఉన్నా భవిష్యత్తు బంధాల దృష్ట్యా ఈ విధంగా కాంగ్రెస్ తో కొత్త చెలిమిని పెనవేసుకోవడానికే తమ ఎంపీని పంపించారు అని ప్రచారం అయితే జరుగుతోంది. ఇందులో నిజమెంత ఉందో తెలియదు కానీ జగన్ రెండు జాతీయ పార్టీలను మ్యానేజ్ చేస్తున్నారు అని అయితే పుకార్లు ప్రచారంలోకి వస్తున్నాయి. అయితే జగన్ స్వభావం తెలిసిన వారు మాత్రం ఆయన అలా చేసే రకం కాదని అంటున్నారు. పైగా కాంగ్రెస్ వైపు నుంచి పెద్దగా వైసీపీ మీద ఆశలు లేవని ఏపీలో వైసీపీని తగ్గిస్తేనే తాము బలపడుతామని కాంగ్రెస్ భావిస్తుందని అంటున్నారు. అయితే రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు అన్న థియరీని కనుక నమ్మితే ఈ ప్రచారంలో కూడా ఏదో ఉందనే అంచనాకు వచ్చువారూ ఉన్నారు. మొత్తానికి కీలక సమయంలో వైసీపీ ఎంపీ వేసిన ఈ భేటీ పలు రకాలైన చర్చకు దారి తీస్తున్నాయని అంటున్నారు.

# మిస్ యూనివర్స్ ఇండియా2025: మణిక విశ్వకర్మ ఎవరంటే

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఇయర్ మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని మణిక విశ్వకర్మ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇటీవల జైపూర్ లో జరిగిన పోటీల్లో మణిక విజేతగా నిలిచి హిస్టరీ క్రియేట్ చేశారు. గతేడాది మిస్ యూనివర్స్ ఇండియాగా నిలిచిన రియా సింఘా మణికకు ఈ కిరీటాన్ని ధరింపచేశారు. థాయ్‌లాండ్ లో నవంబర్ లో జరగనున్న 74వ మిస్ యూనివర్స్ ప్రపంచ పోటీల్లో ఇండియా తరపున మణిక పాల్గొననున్నారు.

**మణిక గురించి సోషల్ మీడియాలో ఆరాలు**

జైపూర్ లో జరిగిన ఈ మిస్ యూనివర్స్ ఇండియా పోటీల్లో యూపీకి చెందిన తాన్య శర్మ ఫస్ట్ రన్నరప్ గా నిలవగా, సెకండ్ రన్నరప్ గా మెహక్ ధింగ్రా, థర్డ్ రన్నరప్ గా హర్యానాకు చెందిని అమిషి కౌషిక్ నిలిచారు. అయితే మణిక ఈ పోటీల్లో విన్నర్ గా గెలవడంతో ఆమె పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో ఎక్కువగా సెర్చ్ చేస్తున్నారు నెటిజన్లు.




**కళారంగంలోనూ ప్రావీణ్యం**

రాజస్థాన్, శ్రీ గంగానగర్ కు చెందిన మణిక ప్రస్తుతం ఢిల్లీలో ఉంటున్నారు. పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న మణికాకు చదువుతో పాటూ కళారంగంలో కూడా ప్రావీణ్యముంది. అందులో భాగంగానే ఆమె క్లాసికల్ డ్యాన్సర్ గా ఎన్నో నేషనల్ లెవెల్ కాంపిటిషన్స్ లో పాల్గొని తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారు. దాంతో పాటూ మణిక విశ్వకర్మకు పెయింటింగ్ లో కూడా మంచి నైపుణ్యముందట.

వాటితో పాటూ గతేడాది మిస్ యూనివర్స్ రాజస్థాన్ 2024 టైటిల్ ను కూడా మణిక సొంతం చేసుకున్నారు. వీటన్నింటి కంటే చెప్పాల్సింది మణిక సేవాగుణం గురించి .న్యూరోనోవా అనే సంస్థను స్టార్ట్ చేసి అందులో న్యూరోలాజికల్ సమస్యలతో బాధపడేవారికి హెల్ప్ చేస్తూ ఉంటారు మణిక. విదేశాంగ మంత్రిత్వ శాఖ నిర్వహించిన బిమ్స్‌టెక్ సెవోకాన్‌లో ఇండియా తరపున ప్రతినిధిగా కూడా మణిక పాల్గొన్నారు.

# బుల్లి ఎర్రన్నాయుడుకు బాబు ఆశీస్సులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరాంధ్ర టైగర్ గా పేరు గడించిన బీసీ నేత కింజరాపు ఎర్రన్నాయుడు. ఆయన 2012లో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలు అయ్యారు. ఆయన తెలుగుదేశం పార్టీలో నంబర్ టూగా వ్యవహరించేవారు. ఆయన ఢిల్లీలో నాయుడు గా అందరి వద్ద పిలుపించుకొని కేంద్ర స్థాయిలో తాను ఏంటో నిరూపించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో 1983లో నెగ్గిన ఎర్రన్నాయుడు మొదటి నుంచి చంద్రబాబుతోనే తన రాజకీయ ప్రయాణం చేస్తూ వచ్చారు. బాబుకు ఆయన అత్యంత సన్నిహితుడుగా ఒక ముఖ్య స్నేహితుడిగా ఉండేవారు.

**కుడి భుజం విరిగింది :**

ఇక చంద్రబాబు అప్పట్లో ఉమ్మడి ఏపీలో పాదయాత్ర చేస్తున్నారు. అది నవంబర్ నెల. రోడ్డు ప్రమాదంలో ఎర్రన్నాయుడు మరణించారు అని వార్త తెలిసి బాబు తన పాదయాత్ర ఆపేసి వచ్చారు. ఎర్రన్న మృత దేహం చూసి ఆయన చలించిపోయారు. తన ప్రాణ స్నేహితుడు ఇక లేడంటూ ఎంతో బాధపడ్డారు. అయితే ఎర్రన్నాయుడు వారసుడిగా కుమారుడు రామ్మోహన్ నాయుడుకు బాబు చాన్స్ ఇచ్చి సొంత కుమారుడిగా ప్రోత్సహించారు. ఇక రామ్మోహన్ నాయుడు కూడా తండ్రికి తగిన తనయుడిగా ఎదిగారు. మంచి వాక్చాతుర్యం తో పాటు భాష మీద పట్టుతో సమయ స్ఫూర్తి అన్నీ కలసి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం ఎంపీ సీటు నుంచి మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సక్సెస్ కొట్టారు.

**పిన్న వయసులో కేంద్ర మంత్రిగా :**

తండ్రి నాలుగు పదులు దాటిన తరువాత కేంద్ర మంత్రి అయితే రామ్మోహన్ అంతకంటే పిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అంతే కాదు కీలకమైన పౌర విమానయాన శాఖను చేపట్టారు. టాప్ ఫైవ్ పోర్టు పోలియోలలో అది ఒకటి. అలా ముందు వరసలో పార్లమెంట్ లో కూర్చునే ఘనతను సాధించారు. ఇదిలా ఉంటే రామ్మోహన్ నాయుడు ఇంట్లో తాజాగా ఒక శుభం జరిగింది. ఆయనకు కుమారుడు పుట్టారు. దాంతో అంతా దానిని ఎంతో సంతోషంగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.



**బుల్లి ఎర్రన్నాయుడు అంటూ :**

రామ్మోహన్ నాయుడు వారసుడిగా బుల్లి ఎర్రన్నాయుడు పుట్టారని శ్రీకాకుళం జిల్లాలో ఆయన అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రామ్మోహన్ నాయుడు ఇంటికి వెళ్ళారు. రామ్మోహన్ నాయుడు కుమారుడిని తన చేతిల్లోకి తీసుకుని బాబు ఎంతగానో మురిసిపోయారు. తన నిండు దీవెలను ఆ బిడ్డకు అందించారు. పుట్టింది ఎవరో కాదు తన ప్రాణ స్నేహితుడు ఎర్రన్నాయుడే అని బాబు ఎంతో ఆనందించారు.

**అదృష్ట జాతకుడు :**

పుడుతూనే రాజకీయ దిగ్గజం అయిన చంద్రబాబు ఒడిలోకి వెళ్ళిన ఆ బిడ్డ అదృష్ట జాతకుడు అంటున్నారు. బాబు నిండు దీవెనలతో మంచి భవిష్యత్తును అందుకుంటారని కూడా అంటున్నారు. ఇదిలా ఉంటే రామ్మోహన్ నాయుడు సతీమణి మాజీ మంత్రి విశాఖ జిల్లాకు చెందిన బండారు సత్యనారాయణ మూర్తి రెండవ కుమార్తె. దాంతో రెండు వైపుల నుంచి కూడా టీడీపీ బంధం గట్టిగా పెనవేసుకుంది అని అంటున్నారు.

**మూడు తరాల వారసత్వం :**

ఇదిలా ఉంటే దివంగత ఎర్రన్నాయుడు చంద్రబాబుతో కలిసి పని చేశారు. రామ్మోహన్ లోకేష్ కి కుడి భుజంగా ఉంటూ వస్తున్నారు. ఇక రామ్మోహన్ నాయుడు కుమారుడు లోకేష్ కుమారుడు దేవాన్ష్ తో కలసి పనిచేస్తారు భవిష్యత్తులో అని అంతా ఎంతో ముచ్చటగా చర్చించుకుంటున్నారు. మొత్తానికి బాబు దీవెనలతో ఎర్రన్నాయుడు స్థాయికి ఈ బిడ్డ ఎదుగుతారు అని కింజరాపు కుటుంబం అయితే హర్షం వ్యక్తం చేస్తోంది.

# ఇకపై ఇండియాలో ఇంద్రధనస్సు చూడలేమా.. విస్తుపోయే నిజాలు వెలుగులోకి!

**హైదరాబాద్ పెన్ పవర్:** వర్షం పడి ఆగిపోయాక చాలా ప్రదేశాలలో ఆకాశంలో ఇంద్ర ధనస్సు కనిపిస్తుంది. ఈ ఇంద్రధనుస్సు చూస్తే చాలా మంది చిన్న పిల్లలతో పాటు పెద్దవాళ్లు కూడా ఆనందంగా ఫీల్ అవుతారు. అంతేకాదు ఇంద్రధనస్సుని చూసి మైమరిచిపోతూ ఉంటారు. అయితే అలాంటి ఇంద్రధనస్సు మన భారతదేశంలో ఇకపై కనిపించదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భవిష్యత్తులో భారత దేశంలో ఇంద్రధనస్సు కనుమరుగవుతుందని శాస్త్రవేత్తలు ఒక అధ్యయనంలో తెలియజేయడంతో ఈ విషయం తెలిసిన చాలామంది షాక్ అయిపోతున్నారు. మరి ఇంతకీ భవిష్యత్తులో ఇంద్రధనస్సు కనుమరుగవడానికి కారణం ఏంటి? మానవ తప్పిదమా లేక మరేదైనా కారణమా అనేది ఇప్పుడు తెలుసుకుందాం..

వర్షం పడ్డ సమయంలో మేఘాలలోని నీటి ఆవిరి వర్షపు బిందువులుగా మారి సూర్యకాంతి ఆ బిందువుల నుండి ప్రసరించి, పరావర్తనం చెందినప్పుడు ఇంద్రధనస్సు కనిపిస్తుంది. ఇంద్రధనస్సులో ఏడు రంగులు ఉంటాయి. ఈ ఏడు రంగులు కూడా మనసుకి చాలా హాయిని కలిగిస్తాయి. అయితే అలాంటి ఇంద్రధనస్సుని ఇకపై భారత్ లో చూడలేమని కొన్ని అధ్యయనాలు తెలుపుతున్నాయి. అయితే భారతదేశంలోని అనేక నగరాల్లో ఇంద్రధనస్సు భవిష్యత్తులో కనుమరుగవబోతుందంటూ శాస్త్రవేత్తలు ఓ అధ్యయనం ద్వారా తెలియజేశారు.అయితే దీనికి కారణం వాతావరణంలో మార్పులు..పట్టణీకరణ, పెరుగుతున్న కాలుష్యం వలన వాతావరణంలో అనేక మార్పులు సంభవించడంతో ఇంద్రధనస్సు ఏర్పడే పరిస్థితులు చాలా వరకు తగ్గిపోతాయట.ఈ విషయాన్ని తాజాగా కొంతమంది శాస్త్రవేత్తలు బయటపెట్టారు. వర్షాలు పడ్డ తర్వాత వచ్చే ఇంద్రధనస్సులను తమ ఫోన్ కెమెరాలలో క్యాప్చర్ చేసి ఒక పెద్ద డేటా బేస్ తయారు చేసి శాస్త్రవేత్తలకు పంపించారట కొంతమంది. అయితే ఈ శాస్త్రవేత్తలకు వచ్చిన ఫోటోలు వేర్వేరు ఖండాల నుండి ఇంద్రధనస్సుని చిత్రీకరించిన వాళ్ళు పంపించారు.అలా వేర్వేరు ఖండాల నుండి వచ్చిన ఇంద్రధనస్సులను పరిశీలించి భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను అంచనా వేసి మరీ బయటపెట్టారు. అయితే ప్రస్తుతం ప్రపంచంలో సంవత్సరానికి 117 సార్లు ఇంద్రధనస్సు కనిపిస్తే రాబోవు రోజుల్లో మరిన్ని ఎక్కువసార్లు ఇంద్రధనస్సు కనిపించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. అయితే ఈ ఇంద్రధనస్సు ఏర్పడే విధానం అనేది అన్ని దేశాలలో ఒకేలాగా ఉండదు.కొన్ని దేశాలలో ఎక్కువసార్లు ఇంద్రధనస్సు కనిపిస్తే మరికొన్ని దేశాల్లో తక్కువసార్లు ఇంద్రధనస్సు కనిపిస్తుంది. ముఖ్యంగా భూమధ్య రేఖకు దూరంగా ఉండే దేశాలలో ఇంద్రధనస్సు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు తెలియజేశారు. అలా మన భారతదేశం భూమధ్యరేఖకు దగ్గరగా ఉంటుంది కాబట్టి భారతదేశంలోని కొన్ని నగరాల్లో భవిష్యత్తులో ఇంద్రధనస్సు కనుమరుగవబోతుందని శాస్త్రవేత్తలు తేల్చేశారు. కానీ భూమధ్యరేఖకు దూరంగా ఉండే అంటార్కిటికా ఖండంలో ఈ ఇంద్రధనస్సు ఎక్కువసార్లు కనిపిస్తుందని చెప్పారు.

మరి ఇప్పటికైనా మానవుడు పర్యావరణాన్ని కలుషితం చేయకుండా ఉంటే ఈ ఇంద్రధనస్సును కనుమరుగయ్యే పరిస్థితులను కాస్తైనా తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఇంద్రధనస్సు భవిష్యత్తులో కనుమరుగవడానికి కారణం గత కొద్ది సంవత్సరాల నుండి మానవుడు చేస్తున్న తప్పిదాలే.. అడవుల నరికివేత, విపరీతమైన కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం వంటి వాటి వల్లే ఈ అనర్థాలు జరుగుతున్నాయి.ఇప్పటినుండి అయినా అడవులను నరికి వేయకుండా సంరక్షించి, కాలుష్యం తగ్గించడం వల్ల ఈ ముప్పు నుండి కాస్తైనా బయటపడవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# మొన్న ఈడీ.. నేడు సీబీఐ.. అనిల్ అంబానీని వీడని నీడలా..

**హైదరాబాద్ పెన్ పవర్:** అన్న ఆకాశంలో.. తమ్ముడు పాతాళంలో! ఇదీ ప్రముఖ పారిశ్రామిక కుటుంబం అంబానీల గురించి చెప్పే మాట. సరిగ్గా 21 ఏళ్ల కిందట 2004లో ఇదే రోజుల్లో అన్నదమ్ములిద్దరూ వ్యాపార సామ్రాజ్యాన్ని పంచుకున్నారు. విడిపోవద్దని తల్లి కోకిలా బెన్ ఎంత వారిస్తున్నా వినకుండా ఎవరి వాటా వాళ్లు తీసుకున్నారు. వాస్తవానికి పంపకాల్లో అన్న ముకేశ్ కంటే తమ్ముడు అనిల్ కు దక్కిన వ్యాపారాలే చాలా లాభాలు ఇచ్చేవి అని అప్పట్లో అనుకున్నారు. కానీ, ఇప్పుడు మకేశ్ ప్రపంచ కుబేరుడిగా ఎదిగి ఎక్కడికో వెళ్లిపోతే, అనిల్ మాత్రం విఫల వ్యాపారవేత్తగా మిగిలారు.



**ఈడీ వాంగ్మూలం...**

రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీని మరిన్ని కష్టాలు చుట్టుముడుతున్నాయి. బ్యాంక్ మోసం కేసులో ఆయన కంపెనీలు, ఇతర ప్రాంతాల్లో శనివారం సీబీఐ సోదాలు చేపట్టింది. పలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని అవకతవకలకు పాల్పడ్డారని అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలపై కేసు నమోదైంది. రెండు వారాల కిందట ఇదే అంశమై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అనిల్ అంబానీని పది గంటలు ప్రశ్నించింది. మనీ ల్యాండరింగ్ నిరోధక చట్టం కింద వాంగ్మూలం కూడా నమోదు చేసింది.

**సీబీఐ సోదాలు...**

తాజాగా అనిల్ అంబానీ కార్యాలయాల్లో సీబీఐ తనిఖీలు చేసింది. ఎస్ బీఐని రూ.2 వేల కోట్ల మేర మోసం చేసిన కేసుకు సంబంధించి సోదాలు నిర్వహించింది. నష్టాల్లో చిక్కుకున్న టెలికాం సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్ కామ్) తీసుకున్న రుణాన్ని కొద్ది రోజుల కిందటనే మోసంగా ఎస్ బీఐ పేర్కొంది. ఈ క్రమంలో 21 రోజుల్లో ఆర్బీఐకి సమాచారం ఇవ్వాలి. కేసును సీబీఐ లేదా పోలీసులకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. అందుకే సీబీఐ కేసు నమోదు చేసింది.

**మోసం విలువ ఎంత..?**

"అనిల్ అంబానీ సంస్థలు 2017-19 మధ్య ఎస్ బ్యాంక్ నుంచి రూ.3 వేల కోట్లు రుణంగా తీసుకున్నాయి. వీటిని అనుమానాస్పద రీతిలో దారిమళ్లించాయి. ఇందుకోసం ఎస్ బ్యాంక్ మాజీ ప్రమోటర్లకు లంచం ఇచ్చారు" అనేది ఈడీ ప్రాథమిక నివేదిక. గతంలో ఎస్ బ్యాంక్ మాజీ ఎండీ, ప్రమోటర్ గా ఉన్న రాణాకపూర్ పై ఈడీ కేసు పెట్టింది. దీనిపై 2020లోనే ఈడీ ఎదుట అనిల్ అంబానీ విచారణకు హాజరయ్యారు. అయితే, ఎస్ బ్యాంక్ కే కాదు.. ఇదే తరహాలో రూ.14 వేల కోట్ల మేరకు ఇతర బ్యాంకుల్లో మోసానికి పాల్పడినట్లు అనిల్ కంపెనీలపై అభియోగాలున్నాయి.

# 'ముసుగు' తొలగింది.. 'ధర్మస్థల' చిక్కుువీడింది.. అంతా అబద్ధమే




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రఖ్యాత శైవ క్షేత్రం.. వేలాది భక్తులు సందర్శించే ప్రాంతం.. అలాంటి ప్రదేశంపై ఓ సాధారణ శానిటరీ వర్కర్ ఆరోపణలు చేశాడు.. ఏమో..? అందులో నిజం ఉందని... లేదని చెప్పలేం కదా..?! శానిటరీ వర్కర్ ముసుగు ధరించి మరీ ఆరోపణలు చేయడంతో నెల రోజులకు పైగా రాద్ధాంతం..! చివరకు ప్రభుత్వమే కదిలి విచారణకు ఆదేశించింది. అతడు చెప్పినది వాస్తవమే అయితే ఎంత గగ్గోలు రేగేదో...?

**భీమా హైడ్రామా**

కర్ణాటక దక్షిణ కన్నడ జిల్లాలోని ప్రఖ్యాత శైవ క్షేత్రం ధర్మస్థల. గతంలో ఇక్కడ శానిటరీ వర్కర్ గా పనిచేసి వెళ్లిపోయాడు భీమా. 1998-2014 మధ్య తాను అనేకమంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని, వారి మృతదేహాలను పూడ్చిపెట్టానంటూ అతడు ఆరోపణలు చేశాడు. వీరంతా లైంగిక దాడి బాధితులను కూడా అనుమానం వ్యక్తం చేశాడు. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలోనే కాక దేశమంతా సంచలనం రేపాయి. మరి ఇన్నాళ్ల తర్వాత ఎందుకు బయట పెట్టావని ప్రశ్నించగా.. 2014 డిసెంబరులో తమ కుటుంబంలోని యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండడంతో అండర్ గ్రౌండ్ కు వెళ్లినట్లు చెప్పాడు. ఇప్పుడు పశ్చాత్తాపంతో బయటకు వచ్చానని తెలిపాడు. ముసుగు వేసుకుని ఆరోపణలు చేయడంతో అతడిని ముసుగు వ్యక్తిగా పిలవసాగారు.

**అంతా హంబక్...**

ధర్మస్థల కేసు ఇప్పుడు వేరొక మలుపు తిరిగింది... ఆరోపణలు చేసిన భీమాని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో తాను చాలా మృతదేహాలను పూడ్చి పెట్టానంటూ ఆరోపణలు చేసిన భీమా ప్రజలను తప్పుదోవ పట్టించాడంటూ తేలింది. తొలుత వందకు పైగా మృతదేహాలను తానే ఖననం చేశానని చెప్పిన భీమా తర్వాత మాట మార్చాడు. తప్పుడు సమాచారంతో ప్రభుత్వం, ప్రజలను తప్పుదారి పట్టించినందుకు అతడిని అరెస్టు చేశారు.

**రాత్రంతా విచారణ....**

భీమాను సిట్ అధికారి ప్రణబ్ మొహంతీ శుక్రవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు విచారించారు. అతడు కట్టుకథలు అల్లి అందరినీ మోసిగించాడని సిట్ తేల్చింది. శనివారం అతడిని కోర్టులో హాజరుపరిచారు. ఇక ధర్మస్థల కేసులో బెంగళూరుకు చెందిన సుజాత భట్ కూడా తప్పుడు ఆరోపణలు చేసింది. మెడిసిన్ చదువుతున్న తన కుమార్తె 2003లో ధర్మస్థలకు వెళ్లి తిరిగిరాలేదంటూ సుజాత చెప్పినందంతా కట్టుకథేనని తేలింది. తాను చెప్పినది అంతా తప్పని సుజాత ఒప్పుకొంది. దీంతో ఈమెనూ అరెస్టు చేశారని సమాచారం.

భీమా ముసుగు తొలగించిన పోలీసులు అతడి పేరు సీఎన్ అలియాస్ చిన్నా అని రివీల్ చేశారు. చిన్నా ఫొటోను కూడా విడుదల చేశారు.

# జెలెన్ స్కీ-పుతిన్... నూనె-వెనిగర్.. కలపలేం: ట్రంప్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రాణ స్నేహితులను పాలు-నీళ్లతో పోల్చుతాం... వీరిని ఎంతకూ విడదీయలేం. అలాగే ఇద్దరు బద్ధ శత్రువులను ఉప్పు-నిప్పుతో పోల్చుతాం.. వీరిని అసలు కలపడం సాధ్యం కాదని అర్థం. ఇప్పుడు ఉక్రెయిన్-రష్యా అధ్యక్షులు జెలెన్ స్కీ-పుతిన్ లను ఇదే విధంగా అభివర్ణించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఔను మరి.. ఆ రెండు దేశాల మధ్య మూడున్నరేళ్లుగా యుద్ధం సాగుతోంది. ఈ సమయంలో ప్రపంచమంతా ఎంతోకొంత మారింది...! కానీ, పుతిన్-జెలెన్ స్కీల మధ్య వైరం మాత్రం ఇంకా పెరిగిందే కానీ తగ్గలేదు.

**యుద్ధం ప్రారంభంలోనే..**

2022 ఫిబ్రవరిలో మొదలైంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధం. పుతిన్-జెలెన్ స్కీ భేటీ అవుతారంటూ అప్పట్లోనే పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. తటస్థ దేశం దీనికి వేదిక అవుతుందని భావించారు. కానీ, అలాంటిదేమీ లేదు. ఇప్పుడు ట్రంప్.. ఆ ఇద్దరు బద్ధ విరోధులను కలవడం అంటే సాధ్యం కాదనే అర్థం వచ్చేలా మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ప్రయత్నాలపై రెండు వారాల్లో ముఖ్య నిర్ణయం తీసుకుంటామని, కానీ, పుతిన్-జెలెన్ స్కీ సమావేశం నూనె-వెనిగర్ లను కలపడం అంత కష్టమని వ్యాఖ్యానించారు.

**యుద్ధం ముగిస్తారా? మా ఫ్యాక్టరీపై దాడి చేస్తారా...?**

యుద్ధం ముగింపులో పుతిన్-జెలెన్ స్కీ కలిసి పనిచేస్తారా? అన్నది తనకు స్పష్టత లేదని... మున్ముందు వారి మధ్య సమావేశానికి తాను హాజరవుతానో లేదోనని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, తాజాగా రష్యా డ్రోన్లతో పెద్దఎత్తున ఉక్రెయిన్ పై విరుచుకుపడింది. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ఫ్యాక్టరీ దెబ్బతిన్నది. దీనిపై ట్రంప్ మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు రష్యాపై భారీ ఆంక్షలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను యుద్ధం ముగించాలని చూస్తుంటే.. పుతిన్ మాత్రం భిన్నంగా వెళు_న్నారని అన్నారు.

**రెండు వారాల సమయంలో...**

మూడున్నరేళ్ల యుద్ధం ముగింపుపై పుతిన్-జెలెన్ స్కీ ఏమనుకుంటున్నారనేది స్పష్టత రావడానికి తనకు రెండు వారాలు పడుతుందని ట్రంప్ అన్నారు. వారిద్దరూ ఓ ఒప్పందం చేసుకోకుంటే తానే నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. అది భారీ ఆంక్షలా? సుంకాలా? ఒకవేళ రెండూ కావొచ్చన్నారు. కాగా, ట్రంప్.. ఇప్పటికే పుతిన్ తో అలస్కాలో సమావేశం అయ్యారు. యూరోప్ దేశాల అధినేతలతో కలిసి జెలెన్ స్కీతో కూడా భేటీ అయ్యారు. ఇక మిగిలింది పుతిన్-జెలెన్ స్కీలను కూర్చోబెట్టడమే. ఆ పని చేస్తున్నామని ప్రకటించారు. త్రైపాక్షిక సమావేశానికి తాము సిద్ధమేనని జెలెన్ స్కీ చెప్పారు.

# పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణించడానికి కారణం అదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్తాన్ ఎప్పుడూ భారతదేశం మీద పగ సాధించాలని, భారతదేశాన్ని నాశనం చేయాలని ప్లాన్ వేయడం తప్ప ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకునే ప్రయత్నాలు అయితే చేయడం లేదు. ఒకప్పుడు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ భారతదేశం ఆర్థిక వ్యవస్థకు సరి సమానంగా ఉండేది.అలాంటి పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది.. మరి ఇంతకీ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకీ క్షీణించడానికి కారణం ఏంటి..? ఎందుకు పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుంది?అనేది ఇప్పుడు తెలుసుకుందాం..పాకిస్తాన్ ఎప్పుడూ మతపరమైన తీవ్రవాదాన్ని రెచ్చగొడుతూ ఆర్థిక వ్యవస్థపై శ్రద్ధ పెట్టడం మానేసింది. మతపరమైన తీవ్రవాదం పెరగడం వల్ల పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తోంది అని కొన్ని నివేదికల్లో తేలింది. అయితే ది ఎక్స్ప్రెస్ ట్రిబ్యూట్ నివేదిక 2023 జనాభా, గృహ గణన నుండి పొందిన డాటా ప్రకారం..పాకిస్థాన్లో దాదాపు 6 లక్షల మసీదులు,36వేల మతపరమైన సెమినరీలు ఉన్నాయి. ఇక 23 వేల కర్మాగారాలు మాత్రమే ఉన్నాయి అంటూ తెలియజేసింది.. ఇక ప్రణాళిక మంత్రి అహ్సాన్ ఇక్బాల్ విడుదల చేసిన 2023 జనాభా లెక్కల నివేదిక ప్రకారం చూస్తే.. పాకిస్థాన్లో 23 వేల కర్మాగారాలు, 6,04,300 చిన్న ఉత్పత్తి యూనిట్లు, 2,42,000 పాఠశాలలు, 11568 కాలేజీలు,214 యూనివర్సిటీలు,6,04,000 మసీదులు, 36,331 మదర్సాలు ఉన్నాయని తెలిపారు.

అయితే పాకిస్తాన్లో ఉన్న పాఠశాలలో ఎక్కువ భాగం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నవేనని, వీటిలో 11,568 కాలేజీలు ఉన్నాయని,వీటిలో ప్రైవేట్ రంగం వాటా కూడా కొంచెం ఎక్కువగానే ఉందని ఆర్థిక సర్వే వెల్లడించింది. ఇక ఈ నివేదిక ప్రకారం సింధు ప్రావిన్సులు, పంజాబ్, కరాచీ ప్రాంతం ఆర్థిక సంస్థలు, శ్రామిక శక్తి రెండిట్లోనూ అత్యధిక సాంద్రతను కలిగి ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో ఉన్న ఖైబర్ పఖ్తుంఖ్వా , బలచిస్తాన్ లు అశాంతితో కూడిన ప్రదేశాలు. పాకిస్తాన్ దేశం మొత్తంలో 29,836 ప్రభుత్వ కార్యాలయాలు,10,452 సెమీ గవర్నమెంట్ ఆఫీసులు, అలాగే 19,645 బ్యాంకులు ఉన్నాయి..

అయితే పాకిస్తాన్ ఆర్టిక వ్యవస్థ దెబ్బ తినడానికి కారణం అక్కడ ఉన్న వ్యాపారాలు చాలా వరకు చిన్న తరహావే. ఈ వ్యాపారాలు కొద్ది మందికి మాత్రమే ఉపాధిని కల్పిస్తున్నాయి. అలా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణించడానికి కారణం అక్కడి ప్రజలకు సరైన ఉపాధి లేకపోవడమే. ఎప్పుడు మతపరమైన కల్లోలాలు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం తప్ప ప్రజలకు సరైన ఉపాధి కల్పించలేకపోతుంది పాకిస్తాన్ గవర్నమెంట్. అందుకే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకి క్షీణిస్తోంది అని కొన్ని నివేదికలు తెలియజేస్తున్నాయి..

# మంత్రులకు బాబు ర్యాంకులు...లోకేష్ ప్లేస్ అదే !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మాస్టర్ గా ఉంటారన్నది అందరికీ తెలిసిందే. ఆయన పార్టీ అధినేతగా ఉంటూ నాయకుల పనితీరు మీద ఎప్పటికపుడు అధ్యయనం చేస్తారు. వారికి మార్కులు వేస్తారు. అలాగే బాబు ముఖ్యమంత్రిగా గతంలో ముఖ్యమంత్రిగా ఉండగా కూడా తన మంత్రుల పనితీరుని అంచనా వేసి మార్కులు ఇచ్చేవారు ఇపుడు కూడా కూటమి మంత్రులకు ఆయన ర్యాంకులు ఇస్తూ వస్తున్నారు. లేటెస్ట్ గా బాబు మంత్రులకు ర్యాంకులు ఇచ్చారు. అవి ఆస్కతికరంగా ఉన్నాయి.

**లోకేష్ నంబర్ టూ :**

మంత్రులు తమ ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో ఏ విధంగా వేగం చూపుతున్నారు అన్న దాని మీద బాబు ఈ ర్యాంకులు ఇచ్చారు అలా చూస్తే కనుక నిమ్మల రామానాయుడు మొదటి ప్లేస్ లోఉన్నారు. నారా లోకేష్ రెండవ ర్యాంక్ తో టాప్ లోనే ఉన్నారు మూడో ర్యాంక్ విషయానికి వస్తే వైద్య మంత్రి సత్యకుమార్, నాలుగవ ర్యాంక్ లో హోం మంత్రి అనిత ఉన్నారు. అయిదవ స్థానంలో పౌర సరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉన్నారు.

**చివరి వరసలో వారే :**

ఇక ఈ ర్యాంకులలో చివరి వరుసలో చూస్తే వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, అలాగే ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఉన్నారు.వీరు తమ ఫైళ్ళను వేగంగా క్లియర్ చేయడం లేదు అని అంటున్నారు. ఇక మిగిలిన మంత్రులు అంతా మధ్యలో ఉన్నారు. మొత్తానికి టాప్ ఫైవ్ ర్యాంకర్ల పనితీరు బాగానే ఉన్నా మిగిలిన వారి విషయంలో బాబు దిశా నిర్దేశం చేస్తూనే ఉన్నారు పాలనలో వేగం పెరగాలి అంటే ఫైళ్ల క్లియరెన్స్ లో చురుకుగా ఉండాలని కోరుతున్నారు

**పవన్ కి మినహాయింపు :**

ఇదిలా ఉంటే గతసారి ఫైళ్ల క్లియరెన్స్ లో పవన్ కి పదవ స్థానం దక్కింది. దాని మీద విమర్శలు వచ్చాయి. పవన్ కంటే ముందు లోకేష్ మంచి ర్యాంకులో ఉన్నారు. దీంతో జనసైనికుల నుంచి అసంతృప్తి వ్యక్తం అయింది. దాంతో ఈసారి ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కి ఈ ర్యాంకుల విషయంలో మినహాయింపు ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక గతంలో చంద్రబాబు తనకు కూడా ర్యాంక్ ఇచ్చుకున్నారు. ఈసారి తనతో పాటు పవన్ ని సైతం పక్కన పెట్టి మిగిలిన 23 మంది మంత్రులకే ర్యాంకులు ఇచ్చారని అంటున్నారు.

**అసలైన ర్యాంకులు అపుడేనట :**

ఇక ఈ ర్యాంకులు కేవలం ఫైళ్ల క్లియరెన్స్ కే అని చెబుతున్నారు. గత పదిహేను నెలలుగా మంత్రుల పనితీరు ఎలా ఉంది వారి నిర్ణయాలు వారు పర్యటనలు వారు ప్రజలతో మమేకం అవుతున్న తీరు వారి శాఖలలో అభివృద్ధి కొత్త కార్యక్రమాలు యాక్షన్ ప్లాన్స్ ఇత్యాది అంశాలు అన్నీ క్రోడీకరించి సెప్టెంబర్ లో జరిగే మంత్రి వర్గ సమావేశంలో మొత్తం మంత్రులు అందరి పనితీరు మీద సమగ్రమైన తీరులో నివేదిక ఉంటుందని అంటున్నారు. దాని ఆధారంగా ర్యాంకులను కూడా ముఖ్యమంత్రి ప్రకటిస్తారని చెబుతున్నారు. మరి టోటల్ పనితీరులో ఎవరికి టాప్ ర్యాంకులు ఎవరికి లస్ట్ ర్యాంకులు వస్తాయన్నది మాత్రం ఆసక్తిగానే ఉంది. చూడాలి ఏ విధంగా రిజల్ట్ ఉంటుందో.

# 'మిస్సింగ్' కథ వెనుక నిజం.. ధర్మస్థల కేసులో కొత్త మలుపు



**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటకలోని ప్రముఖ యాత్రాక్షేత్రం ధర్మస్థలలో మృతదేహాల ఖననం కేసు రోజురోజుకూ కొత్త మలుపులు తీసుకుంటోంది. గతంలో కీలక వ్యక్తి వాంగ్మూలం మార్చడంతో సంచలనం రేపిన ఈ వ్యవహారంలో తాజాగా మరో ట్విస్టు బయటపడింది. తన కుమార్తె అదృశ్యమైందంటూ ఆరోపణలు చేసిన సుజాత భట్ అనే మహిళ, ఇప్పుడు ఆ కథ అంతా కల్పితం అని ఒప్పుకున్నారు.

**కుమార్తె తిరిగి రాలేదంటూ పోలీసులను ఆశ్రయించి...**

"ధర్మస్థల ఘటన పెద్ద ఎత్తున చర్చకు రావడంతో, సుజాత భట్ 2003లో తన కుమార్తె అనన్య భట్ స్నేహితులతో అక్కడికి వెళ్లి తిరిగి రాలేదని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించారు." అప్పట్లో తమను పోలీసులు పట్టించుకోలేదని, బెదిరించి మౌనం పాటింపజేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి, ఈ వ్యవహారాన్ని ధర్మస్థల కేసుతో కలిపి విచారణ ప్రారంభించారు.

**వారు చెప్పినట్లే చేశా..**

సుజాత మీడియా ముందు అసలు నిజాన్ని బయటపెట్టారు. "నాకు అనన్య భట్ అనే కుమార్తె లేరు. ఆ కథ మొత్తాన్ని కొంతమంది ప్రభావశీలులు చెప్పించారు. అదృశ్యమైంది అంటూ ప్రచారంలోకి వచ్చిన ఫొటోలు కూడా నకిలీవే. మా కుటుంబానికి చెందిన

భూమిని ఆలయ అధికారులు బలవంతంగా తీసుకున్నందుకు, ఆ ఆస్తి వివాదం పరిష్కారం కోసం నేను వారి సూచనల మేరకు ఈ కథ చెప్పాను" అని స్పష్టం చేశారు. తాను డబ్బులు తీసుకోలేదని, కానీ తప్పుడు ఆరోపణలు చేసినందుకు పశ్చాత్తాపం ఉందని తెలిపారు. ప్రజలు, భక్తులు తనను క్షమించాలని వేడుకున్నారు.

**అతనూ మాటమార్చాడా?**

గమనించదగ్గ విషయం ఏమిటంటే, గతంలో ధర్మస్థలలో వందల మృతదేహాలను ఖననం చేశానని మాజీ పారిశుద్ధ్య కార్మికుడు భీమా సంచలన ఆరోపణలు చేశాడు. అతడి సూచనల మేరకు తవ్వకాలు జరపగా మృతదేహ అవశేషాలు లభించాయి. కానీ తరువాత అతడూ మాట మార్చి కొత్త వాదన చేశాడు. దీంతో మొత్తం కేసు మిస్టరీగా మారింది.

# వైసీపీ ఆరోపణలపై కోటంరెడ్డి రియాక్షన్ ఇదే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో అధికార పార్టీ టీడీపీ, ప్రతిపక్ష పార్టీ వైసీపీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్నది. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను టీడీపీ నేతలు అదే తీరులో ప్రతిఘటిస్తున్నారు. ఇక ఏపీలో నెల్లూరు ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి రౌడీ షీటర్ శ్రీకాంత్ కు పెరోల్ మంజూరుకు సిఫారసు లేఖ ఇచ్చారంటూ వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన వివరణ ఇచ్చారు.

**అది సాదారణ విషయం..**

ప్రజలు రకరకాల సమస్యలతో ప్రజాప్రతినిధులను కలుస్తుంటారని పేర్కొన్నారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా ఏమీ ఉండదని, స్థానిక ఎమ్మెల్యేలను ప్రజలు కలవడం సాధారణ విషయమేనని స్పష్టం చేశారు. అలాగే "శ్రీకాంత్ తండ్రి, సోదరుడు తనను సంప్రదించడంతో ఒక సిఫారసు లేఖ ఇచ్చాను. ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలు విని, వారి అభ్యర్థన మేరకు లేఖలు ఇవ్వడం సాధారణమే. అయితే చివరి నిర్ణయం మాత్రం అధికారులదే" అని పేర్కొన్నారు.

**"జులై 16న తిరస్కరించారు %-% జులై 30న మంజూరైంది"**

"నాకు సంబంధించిన లేఖను అధికారులు జులై 16న తిరస్కరించారు. ఆ తర్వాత జులై 30న పెరోల్ మంజూరు చేశారు. మధ్యలో 14 రోజులు గడిచాయి. కాబట్టి నా లేఖకు, చివరికి ఇచ్చిన అనుమతికి ఎలాంటి సంబంధం లేదు. ఇది పూర్తిగా అధికారుల స్వతంత్ర నిర్ణయం" అని స్పష్టం చేశారు.

**వైసీపీపై విమర్శలు**

ప్రస్తుత రాజకీయ విమర్శలపై కోటంరెడ్డి కౌంటర్ ఇచ్చారు. "వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా నాపై ఆరోపణలు చేస్తున్నారు. కానీ వారి పాలనలోనే ఇతర ఎమ్మెల్యేల సిఫారసులపై శ్రీకాంత్‌కు పెరోల్ ఇచ్చారు. అప్పుడు అది తప్పుకాదా? ఇప్పుడు మాత్రమే తప్పు ఎందుకు?" అని ప్రశ్నించారు.

**ఇకపై సిఫారసులు ఉండవు**

కోటంరెడ్డి తన రాజకీయ జీవితం గురించి ప్రస్తావిస్తూ %-% "ప్రతి సంఘటన మనకు పాఠం నేర్పుతుంది. ఈ అనుభవం తర్వాత ఇకపై ఎవరికి పెరోల్ కోసం సిఫారసు చేయను. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాను కానీ ఇలాంటి అంశాల్లో దూరంగా ఉంటాను" అని ఖరారు చేశారు.

**వివాదానికి తెరపడుతుందా?**

శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంపై నెల్లూరులో గత కొద్ది రోజులుగా తీవ్ర రాజకీయ వాదోపవాదాలు జరుగుతున్నాయి. కోటంరెడ్డి స్పష్టీకరణతో ఈ వివాదం తగ్గుతుందా లేదా అన్నది చూడాలి. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు వైసీపీ నేతలకు మరోసారి చర్చకు దారితీయడం ఖాయం.

# బౌలింగ్ కోసం ఆ మూడింటినీ బుమ్రా వదిలేశాడు: భరత్ అరుణ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్నెట్ డెస్క్: జస్‌ప్రీత్ బుమ్రా పేరు చెప్పగానే మనకు అతడి యూనిక్ యాక్షన్, సర్రున దూసుకొచ్చే బంతులే గుర్తుకు వస్తాయి. అయితే దీని కోసం బుమ్రా ఎంతో కష్టపడ్డాడు. ఎన్నో త్యాగాలు చేశాడు. బౌలింగ్‌లో మరింత వేగం కోసం తనకిష్టమైన మూడు ఆహారాలనూ వదిలేశాడు. ఈ విషయాన్ని టీమ్‌ఇండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ తెలిపాడు. అలాగే బుమ్రా బౌలింగ్ యాక్షన్ వల్ల అతడి శరీరం చాలా ఒత్తిడికి గురైంది. దీంతో అతడి కోసం ప్రత్యేక ప్లాన్‌ను సిద్ధం చేశానని అప్పటి రోజులను భరత్ గుర్తుకు తెచ్చుకున్నాడు. 'ఫిట్‌నెస్ అనగానే మనకు విరాట్ కోహ్లీ గుర్తుకు వస్తాడు. కానీ ఈ విషయంలో జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఏం తక్కువ కాదు. 2013లో బుమ్రా అండర్-19 క్యాంప్‌లో భాగంగా సెలెక్షన్ కోసం ఎన్‌సీఏకు (%చీజూ%) వచ్చాడు. అతడు తుది జట్టులో లేడు. కానీ నేషనల్ క్రికెట్ అకాడమీ క్యాంప్‌నకు వచ్చిన 30 మంది సభ్యుల్లో ఉన్నాడు' అని భరత్ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు.

'అప్పట్లో బుమ్రా మరీ వేగంగా బంతులేయలేకపోయాడు. దీంతో మేం ఫిజియో, స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌తో మాట్లాడాం. మేమంతా అతడి యాక్షన్ జోలికి వెళ్లకూడదనుకున్నాం. ఎందుకంటే అది యూనిక్ యాక్షన్. దాంతో చాలా పేస్ జనరేట్ చేయొచ్చని మాకు అనిపించింది. కానీ అదే సమయంలో ఆ యాక్షన్ వల్ల అతడి శరీరం మీద తీవ్రమైన ఒత్తిడి పడుతుందని గుర్తించాం' అని భరత్ పేర్కొన్నాడు.

ఆ సమయంలో బుమ్రాతో తాము మాట్లాడిన విషయాన్ని వెల్లడించాడు. 'మేం బుమ్రాను పిలిచి అతడితో మాట్లాడాం. ఫాస్ట్ బౌలర్‌గా రాణించాలంటే ఫిజికల్‌గా కూడా ఫిట్‌గా ఉండాలని అతడికి సూచించాం. డైట్, వ్యాయామం, చేయాల్సిన త్యాగాల గురించి వివరించాం. బుమ్రా కూడా వెంటనే తనను తాను మార్చుకున్నాడు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ప్రారంభించాడు. జిమ్‌లో వర్క్ అవుట్లు మొదలు పెట్టాడు. అచ్చం విరాట్ కోహ్లీలానే ఫిట్‌నెస్ కోసం అంకితభావంతో కృషి చేశాడు. బుమ్రాకు బర్గర్లు, పిజ్జాలు, మిల్క్‌షేక్స్ అంటే చాలా ఇష్టం. కానీ వాటిని మరుక్షణమే వదిలేశాడు. రుచికరమైన ఆహారం కంటే.. తనకు బౌలింగే ఇష్టం అని చాటి చెప్పాడు' అని భరత్ అరుణ్ గుర్తుచేసుకున్నాడు.

టీమ్‌ఇండియా ఇటీవలే ఇంగ్లాండ్‌లో పర్యటించింది. అందులో భాగంగా అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడింది. అయితే వర్క్‌లోడ్ నేపథ్యంలో బుమ్రా ఈ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లే ఆడాడు. వీటిలో 14 వికెట్లు పడగొట్టాడు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రకటించిన భారత జట్టులో కూడా బుమ్రా స్థానం సంపాదించాడు.

# ఆసియా కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు ప్రకటన

## సెప్టెంబరు 9 నుంచి ఆసియా కప్ సమరం

## ఇప్పటికే జట్లను ప్రకటించిన భారత్, పాక్

## తాజాగా 16 మందితో బంగ్లాదేశ్ జట్టు ఎంపిక



**హైదరాబాద్ పెన్ పవర్:** మరికొన్ని రోజుల్లో ఆసియా క్రికెట్ సమరానికి తెరలేవనుంది. టీ20 ఫార్మాట్లో జరిగే ఈ క్రికెట్ యుద్ధం సెప్టెంబరు 9 నుంచి సెప్టెంబరు 28 వరకు యూఏఈలో నిర్వహించనున్నారు. ఇప్పటికే టీమిండియా, పాకిస్థాన్ ఆసియా కప్ టోర్నీ కోసం తమ జట్లను ప్రకటించాయి. తాజాగా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా 16 మందితో జట్టును ప్రకటించింది. లిట్టన్ దాస్ కెప్టెన్సీలో అనుభవజ్ఞులు, యువకుల కలబోతగా జట్టు ఎంపిక జరిగింది. ఆసియా కప్ టోర్నీలో ఈసారి మొత్తం 8 జట్లు పాల్గొంటుండగా... వాటిని రెండు గ్రూపులు చేశారు. గ్రూప్-ఏ లో భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ జట్లు ఉన్నాయి. బంగ్లాదేశ్ జట్టు శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్ జట్లతో కలిసి గ్రూప్-బి లో ఉంది.

**బంగ్లాదేశ్ జట్టు**

లిట్టన్ దాస్ (కెప్టెన్), నురుల్ హసన్ (వికెట్ కీపర్), తాంజిద్ హుస్సేన్, పర్వేజ్ ఇమాన్, తౌహీద్ హృదయ్, సైఫ్ హసన్, జకీర్ అలీ (వికెట్ కీపర్), షమీమ్ హుస్సేన్, రిషాద్ హుస్సేన్, నసూమ్ అహ్మద్, ముస్తాఫిజూర్ రెహ్మాన్, తాంజిమ్ సకిబ్, మెహదీ హసన్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లామ్, సైఫుద్దీన్.

# సచిన్ మాట విని తప్పు చేశా.. ఇప్పటికీ బాధపడతా: ద్రవిడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ చరిత్రలో 'ది వాల్'గా పేరుగాంచిన రాహుల్ ద్రవిడ్, తన కెరీర్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. తాను చేసిన ఒకే ఒక పెద్ద తప్పు, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ సలహాను పాటించడమేనని, ఆ నిర్ణయం పట్ల ఇప్పటికీ విచారం ఉందని తెలిపాడు. మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో జరిగిన ఒక ఇంటర్వ్యూలో ద్రవిడ్ ఈ చేదు జ్ఞాపకాన్ని గుర్తుచేసుకున్నాడు.

**అసలేం జరిగిందంటే..?**

2011లో భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్‌లో ద్రవిడ్ బ్యాటింగ్ చేస్తున్నాడు. ఒక బంతికి అంపైర్ సైమన్ టఫెల్ అతడిని క్యాచ్ ఔట్‌గా ప్రకటించారు. అయితే, బంతి తన బ్యాట్‌కు తగిలినట్లు తనకు అనిపించలేదని ద్రవిడ్ తెలిపాడు. "నేను బంతిని డ్రైవ్ చేసినప్పుడు 'టక్' అని ఒక శబ్దం వచ్చింది. కానీ నా బ్యాట్‌కు బంతి తగిలిన ఫీలింగ్ అస్సలు లేదు. కొన్నిసార్లు బ్యాట్స్‌మెన్‌కు ఆ విషయం స్పష్టంగా తెలుస్తుంది" అని ద్రవిడ్ వివరించాడు.

అంపైర్ నిర్ణయంపై సందేహంతో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న సచిన్ వద్దకు వెళ్లి చర్చించాడు. "బంతి నా బ్యాట్‌కు తగలలేదని నేను సచిన్‌తో చెప్పాను. కానీ సచిన్, 'రాహుల్, చాలా పెద్ద శబ్దం వచ్చింది యార్. కచ్చితంగా నువ్వు దాన్ని బాదేశావ్' అని అన్నాడు. అతను అలా చెప్పడంతో బహుశా నాకే పొరపాటుగా అనిపించిందేమో అనుకుని రివ్యూ తీసుకోకుండా పెవిలియన్ వైపు నడిచాను" అని ద్రవిడ్ ఆనాటి సంభాషణను గుర్తుచేసుకున్నాడు.

**రీప్లేలో తేలిన నిజం**

డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లి రీప్లే చూశాక ద్రవిడ్‌కు అసలు విషయం తెలిసింది. బంతి బ్యాట్‌కు కొద్ది దూరంలో వెళ్లిందని, బ్యాట్ అతని షూలేస్‌కు తగలడం వల్ల ఆ శబ్దం వచ్చిందని స్పష్టమైంది. అప్పటికే ఐదుసార్లు 'ఐసీసీ అంపైర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలిచిన సైమన్ టఫెల్ లాంటి గొప్ప అంపైర్ నిర్ణయాన్ని సవాలు చేయడం కూడా అప్పట్లో అంత తేలిక కాదని ద్రవిడ్ పేర్కొన్నాడు. కాగా, ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో జరిగిన ఆ సిరీస్‌ను భారత్ 4-0 తేడాతో ఘోరంగా ఓడిపోయింది. అయితే, ఆ సిరీస్‌లో ద్రవిడ్ అద్భుతంగా రాణించాడు. నాలుగు టెస్టుల్లో మూడు సెంచరీలతో 461 పరుగులు చేసి భారత జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# వార్-2 ఎఫెక్ట్.. ఇక అవి ఆపేయాల్సిందే



రెబా మోనికా జాన్ యొక్క ఫ్యాషన్ అలలు సృష్టిస్తోంది



జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ మూవీ 'వార్-2' అతడికి ఉత్తరాదిన మంచి ఫాలోయింగ్ తెచ్చి పెడుతుందని, మార్కెట్‌ను విస్తరిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అభిమానులు. కానీ ఆ చిత్రం బాక్సాఫీస్ దగ్గర దారుణంగా బోల్తా కొట్టింది. ఎన్టీఆర్‌కు తిరుగులేని ఫాలోయింగ్ ఉన్న తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమా ప్రభావం చూపలేకపోయింది. హిందీలో హృతిక్ స్టార్ పవర్ వల్ల ఓ మోస్తరుగా ఆడింది. ఇంకా థియేటర్లలో ఉన్నప్పటికీ.. ఈ సినిమా ఫైనల్ రిజల్ట్ డిజాస్టర్ అనడంలో సందేహాలేమే లేవు. ఓ భారీ, క్రేజీ ప్రాజెక్టుతో బాలీవుడ్లోకి తారక్ ఇవ్వాలనుకోవడం మంచి ఆలోచనే. యశ్ రాజ్ ఫిలిమ్స్, అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్.. ఈ కాంబినేషన్ సూపరే. కానీ తారక్ ఎంచుకున్న జానర్, టైమింగ్ పెద్ద మైనస్ అయ్యాయి. యశ్ రాజ్ ఫిలిమ్స్ బేనర్ అంటే స్పై థ్రిల్లర్లకు కేరాఫ్ అడ్రస్. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్.. అంటూ ఒక కేటగిరీ పెట్టి మరీ వాళ్లు ఈ జానర్లో సినిమాలు తీస్తున్నారు. ఐతే ఏక్ థా టైగర్, వార్, పఠాన్ సినిమాల వరకు బండి బాగానే నడిచింది. ప్రేక్షకులు ఈ భారీ యాక్షన్ సినిమాలను బాగా ఆదరించారు. కానీ మొదట్లో కొత్తగా, ఎగ్జైటింగ్‌గా ఉన్నది ఏదైనా తర్వాత మొహం మొత్తడం మామూలే. కథలు మార్చకుండా ఇటు అటు తిప్పి భారీ యాక్షన్ జోడించి సినిమాలు తీస్తుండడంతో జనాలకు చిరాకు వచ్చేసింది. టైగర్-3 సినిమాను అలాగే తిరస్కరించారు. పాకిస్థాన్ నుంచి ఇండియాకు ముప్పు వాటిల్లడం.. హీరో రంగంలోకి దిగి శత్రు దేశం మిషన్‌ను భగ్నం చేయడం.. ఇలాంటి కథలు బాలీవుడ్లో లెక్కకు మిక్కిలి తెరకెక్కాయి. ఓవైపు యశ్ రాజ్ వాళ్లు, ఇంకోవైపు వేరే నిర్మాణ సంస్థలు ఇవే కథలు తీసి తీసి జనాలకు మొహం మొత్తేలా చేశారు. గత ఏడాది బడేమియా చోటేమియా, ఫైటర్ లాంటి సినిమాలు కూడా జనాల తిరస్కారానికి గురయ్యాయి. ఇలాంటి టైంలో 'వార్-2' సైతం అదే అరిగిపోయిన కథతో తెరకెక్కడం, రవ్వంతైనా కొత్తదనం లేకపోవడం, ఇలాంటి భారీ యాక్షన్ ఘట్టాలు చాలా సినిమాల్లో చూసి ఉండడంతో సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాకు వచ్చిన ఫలితం చూశాక.. ఇక యశ్ రాజ్ వాళ్లు స్పై యూనివర్స్‌ను మూసేయక తప్పేలా లేదు.



సుప్రీత వార్డ్‌రోబ్ మీకు కావాల్సినవన్నీ

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com